

# విజ్ఞాన శిఖరం...



# సెయింట్ జోసెఫ్

## సింగరేణి సిగలో కలికీతురాయిలా నిలిచిన ప్రస్థానం..

ఆ విద్యా సంస్థ పేరు చెబితే చాలు తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఓ దృఢమైన నమ్మకం... విద్యార్థుల మనసుల్లో అచంచెల ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతుంది. పదో తరగతి ఫలితాలొచ్చాయంటే ఇక విద్యా సంస్థలో చదివిన విద్యార్థులకు ర్యాంకుల పంటే... ఒక్కటి కాదు.. రెండు కాదు పదో తరగతి ఫలితాల్లో లెక్కకు మించి కొనసాగుతున్న ర్యాంకుల పరంపర... అందుకే ఇక్కడ అందించిన విద్యను తమ భవిష్యత్తుకు పునాది రాళ్లుగా వేసుకున్న విద్యార్థులు ఓ వెలుగు వెలుగుతున్నారు. ఆ విద్యా సంస్థలో చదివిన విద్యార్థులెందరో వివిధ ప్రపంచ దేశాల్లో ప్రముఖ సాఫ్ట్‌వేర్లుగా, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా, ప్రముఖ వ్యాపారవేత్తలుగా విరాజిల్లుతున్నారు. తమ విద్యకు పునాధులు వేసిన ఆ విద్యా సంస్థ పేరు ప్రపంచ అవనికపై సగర్వంగా రెపరెపలాడేలా చేస్తున్నారంటే అతిశయోక్తికాదు... సిరుల మాగాణి సింగరేణి సిగలో విద్యా కుసుమాలు వికసించేలా.. వినూత్న విద్యా భోదన అందిస్తూ.. ఎందరినో ప్రయోజకులుగా తీర్చిదిద్దుతూ.. జిల్లాకు చుక్కానిగా నిలుస్తోంది ఆ విద్యా సంస్థ. అరవై ఏండ్ల సుదీర్ఘ ప్రస్థానంలో వేలాది మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ప్రసాదించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రయివేటు



- స్థాపించిన నాటి నుంచి ఫలితాల్లో తిరుగులేని జైత్రయాత్ర..
- 130మందితో ఆరంభమై.. 70వేల మందిని విజయతీరాలకు చేర్చిన ఘన చరిత్ర..
- అద్వితీయ ప్రస్థానానికి అరవై ఏండ్లు పూర్తి..
- కొత్తగూడెం ప్రయివేటు విద్యారంగంలో ప్రభంజనంలా దూసుకెళ్తున్న విద్యాసంస్థ
- తెలుగు రాష్ట్రాల్లో 'సెయింట్ జోసెఫ్' విద్యాసంస్థకు ప్రత్యేక గుర్తింపు
- లెక్కకు మించి రాష్ట్ర స్థాయి ర్యాంకులు.. వేలల్లో అవార్డులు..
- ప్రపంచ నలుమూలలా దిగ్గజాలుగా విరాజిల్లుతున్న 'సెయింట్ జోసెఫ్' విద్యార్థులు..

విద్యారంగంలో ఓ ప్రభంజనంలా దూసుకుపోతున్న ఆ విద్యాసంస్థ మరేదో కాదు... "సెయిట్ జోసెఫ్ హై స్కూల్'... దిగ్విజయంగా అరవై వసంతాలు పూర్తిచేసుకుని డైమండ్ జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్‌బాద్ పంచాయతీలో ఏర్పాటు చేసిన "సెయింట్ జోసెఫ్ హైస్కూల్" ప్రస్థానంపై కెరటం ప్రత్యేక కథనం..

శామ్, ఫిబ్రవరి02(కెరటం ప్రతినిధి)

## అరవై ఏండ్ల నమ్మకం.. అద్వితీయ ప్రస్థానం..

పదోతగరతి ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తూ వేలాది మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విజయపరంపరను ఒకసారి నెమరువేసుకుంటే ఆ కష్టం వెనుక ఓ అరవై ఏండ్ల సుదీర్ఘ చరిత్రే ఉంది. ర్యాంకుల సాధన వెనుక కఠోరసాధన, క్రమశిక్షణ, నిబద్ధత, అంతకు మించి విద్యార్థుల భవిష్యత్తును బంగారు మయం చేయాలన్న పవిత్రమైన ఆలోచన.. ఆ పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉండాల్సిన మౌలిక సదుపాయాల కల్పన.. నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం.. వీటన్నింటినీ సమకూర్చగల యాజమాన్యం... ఇవన్నీ కలగలిస్తేనే ర్యాంకులు దక్కుతాయి. నిరంతరం విద్యార్థుల మస్తిష్కాల్లోని సృజనాత్మకతను వెలికితీసేలా టాలెంట్ టెస్టులు, క్విజ్ పోటీలు, కల్చరల్ కార్యక్రమాలు నిర్వహిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రయివేటు విద్యారంగంలో తారాజువ్వలా దూసుకుపోతున్న సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ప్రస్థానం నిజంగా ఒక ప్రభంజనమేనని చెప్పక తప్పదు... ఇంతటి ఘనమైన రికార్డులను తిరగరాస్తూ తమకు తామే పోటీ, సాటి అంటూ ముందుకు దూసుకెళుతున్న సెయింట్ జోసెఫ్ హై స్కూల్ సరిగ్గా 1963 జూన్ 10న తొలి అడుగు పడింది. సింగరేణి సిరులతో తులతూగుతున్న రుద్రంపూర్, దన్‌బాద్, గౌతంపూర్, శ్రీ ఇంక్లైన్, రామవరం ప్రాంతాల్లోని సింగరేణి ఉద్యోగుల పిల్లలకు మంచి విద్యను అందించాలన్న సింగరేణి యాజమాన్యం విజ్ఞప్తి మేరకు 130 మంది విద్యార్థులతో సెయింట్ జోసెఫ్ స్కూల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆనాడు బ్రదర్ అమాన్షియస్ మొట్టమొదటి ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. తొలి అడుగులు పడిన వేళావిశేషమో ఏమో కానీ... సెయింట్ జోసెఫ్ హై స్కూల్ దినదిన ప్రవర్ధమానమై వెలుగొందింది. పాఠశాలకు వచ్చే విద్యార్థులను అద్భుతంగా తీర్చిదిద్ది వారిని ఉన్నతులుగా తయారుచేసింది. నాటి నుండి నేటి వరకూ సరికొత్త పంథాలో అన్ని రంగాల్లో విద్యార్థులను ప్రావీణ్యులుగా తయారుచేస్తూ.. తనకంటూ ప్రత్యేకతను సాధించుకుంటూ తమ విద్యార్థులను తిరుగులేని మేథావులుగా తీర్చిదిద్దింది.

## విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు దిక్సూచి సెయింట్ జోసెఫ్ హైస్కూల్..



ప్రపంచంలో విద్యను మించిన ఆయుధం మరొకటి లేదు. సమాజంలో ఒక గుర్తింపు నిచ్చేలా చేసేది విద్య మాత్రమే నని సెయింట్ జోసెఫ్ హైస్కూల్ ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు ప్రాథమిక దశలోనే నాణ్యమైన విద్యను అందిస్తే భవిష్యత్తులో వారు మంచి ఫలితాలు సాధించి, భావిభారతానికి వెలుగులు పంచుతారని ఆయన అన్నారు. సెయింట్ జోసెఫ్ హైస్కూల్ స్థాపించి అరవై సంవత్సరాలు పూర్తి కావడంతో పాటు డైమండ్ జూబ్లీ జరుపుకుంటున్న తరుణంలో తాను ప్రిన్సిపాల్‌గా పనిచేయడం మర్చిపోలేని మధుర జ్ఞాపకమని అన్నారు. వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల 60 వసంతాలు పూర్తి చేసుకోవడం సగర్వంగా ఉంది. రాబోవు కాలంలో మరిన్ని అధునాతన డిజిటల్ లైబ్రరీ, ఇంగ్లీష ల్యాబ్, స్మాల్ క్లాస్ వంటి సౌకర్యాలను అందుబాటులోకి తేనున్నాము. అంతే కాదు ఒక విద్యార్థికి కేవలం ఒక్క చదువే కాకుండా ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమాజం పట్ల స్పృహ, మారుతున్న సమాజం పట్ల అవగాహన కల్పిస్తూ వారిని మంచి పౌరులుగా ఈ దేశానికి అందించాలన్న కృతనిశ్చయంతో పనిచేస్తున్నాం.

\- బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపల్

తన తొలి అడుగులోనే ర్యాంకుల పంట పండిస్తున్న సెయింట్ జోసెఫ్ హై స్కూల్ తన ప్రస్థానంలో వేలాదిమంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ప్రసాదించింది. ఇక్కడ చదివిన ఎందరో విద్యార్థులు దేశ విదేశాల్లో ప్రముఖ సాఫ్ట్‌వేర్లుగా, బిజినెస్‌మ్యాన్‌లుగా, ఆఫీసర్లుగా వెలుగొందుతున్నారు. ఇలా ఎందరినో ఈ ప్రపంచానికి అందించిన ఘన చరిత్ర కలిగిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ఈ నెల 5న డైమండ్ జూబ్లీ వేడుకలు జరుపుకోనున్నది. అరవై ఏండ్ల పాటు దాదాపు 70వేల

## 5న డైమండ్ జూబ్లీ వేడుకలు...

మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఈ పాఠశాలల్లో డైమండ్ జూబ్లీ వేడుకలకు సకలం సిద్ధమవుతున్నది. ఈ వేడుకలకు చైర్మన్, ప్రావిన్షియల్ సుపీరియర్ రెవ. బ్రదర్ షైనీ అలెక్స్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డైరెక్టర్ పా ఎన్.బలరాం నాయక్ ఐఆర్‌ఎస్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్, ప్రముఖ వైద్యులు డాక్టర్ రోజా కిరణ్, డాక్టర్ మాలతితో పాటు అనేక మంది ప్రముఖులు హాజరుకానున్నారు.

### లెక్కకు మించి రాష్ట్ర స్థాయి ర్యాంకులు.. వేలల్లో అవార్డులు..

ఇప్పటికి వేలాది మంది విద్యా కుసు మాలను ఈ ప్రపంచానికి అందించిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ తన అరవై ఏండ్ల ప్రస్థానంలో లెక్కకు మించి రాష్ట్ర స్థాయి ర్యాంకులు.. వేలల్లో అవార్డులు.. దక్కించుకుని సత్తా నిరూపించుకున్నది. 1969లో మొదటి పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ఉమ్మడి ఏపీలోనే సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ఖ్యాతిని ఒక్కసారిగా ఆకాశానికి ఎత్తారు. ఇదే స్ఫూర్తితో పరీక్షలు నిర్వహించిన ప్రతిసారి అనేక మంది విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు దక్కించుకున్నారు. ఇలా ర్యాంకుల పరంపరతో సెయింట్ జోసెఫ్ హై స్కూల్ పేరు మారుమోగిపోయింది. రాష్ట్రంలో ఎక్కడ విన్నా సెయింట్ జోసెఫ్ హై స్కూల్ పేరు ఓ ప్రభంజనంలా దూసుకుపోయింది. అంతేకాదు అటు చదువుతో పాటు ఇటు ఆటలు.. సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ తగ్గేదేలే అంటూ.. విద్యార్థులు ప్రతిభ కనబరిచేవారు. మంచి ఉన్నత ప్రమాణాలతో వారికి అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించేలా తర్ఫీదునిస్తూ.. వారిలో సరికొత్త అధ్యయనానికి పునాదులు పడేవి ఈ హైస్కూల్‌లో.

### 4న పాఠశాల పిలుస్తోంది...రా..!!

ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తను చదువుకునే రోజులు.. చేసే అల్లరి.. స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు.. వారితో కలిసి ఆడిన ఆటలు.. చిన్న చిన్న గ్యాంగ్‌లు... అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఆ స్కూల్‌లో చదువుకున్న విద్యార్థులంతా ఈ నెల 4న కలుసుకుని ఆనందంగా గడపనున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి దాదాపు 2వేల మంది పూర్వ విద్యార్థులు హాజరుకానున్నారు. అంతేకాదు అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన టీచర్లను, బ్రదర్స్‌ను సాదరంగా ఆహ్వానించి.. వారిని ఘనంగా సత్కరించుకోనున్నారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డవారు.. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడపనున్నారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంతోషాలను గుర్తుచేసుకుంటూ సందడి చేయనున్నారు. ఇందుకోసం పూర్వ విద్యార్థుల్లోని కొందరు ఆర్గనైజర్లుగా మారి వేడుకను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పూర్తి చేస్తున్నారు.

## క్రమశిక్షణ నేర్చుకున్నా..



మాది కొత్తగూడెంలోని మేదరబస్తీ. ప్రాథమిక విద్య సెయింట్ మేరీస్‌లో చదివాను. తర్వాత కొత్తగూడెం నుంచి 7కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికీ పాఠశాల ఔన్నత్యాన్ని గుర్తించి 5 నుంచి 10 వరకు సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో మా తల్లిదండ్రులు చేర్పించారు. ఈ పాఠశాలలో చేరినాక క్రమశిక్షణ అంటే ఏంటో నేర్చుకున్నాను. బ్రదర్ డామ్నిక్ నుంచి డిసిప్లేన్‌కి అర్థం తెలుసుకుని నేడు నా జీవితంలో ఎదగడానికి ఎంతో దోహదపడింది. సెయింట్ జోసెఫ్ హైస్కూల్ కేవలం విద్య కోసమే కాదు.. భవిష్యత్‌పై ప్రణాళిక, తోటి వారికి సహాయపడే గుణం, మంచి దేశ పౌరుడిగా తీర్చిదిద్దడమే కాకుండా మనలో ఉన్న అతీత శక్తిని గుర్తించి బయటకు తీస్తుంది. అందుకే చదువుకునే రోజుల్లో... మంచి డ్రామాలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాష్ట్రస్థాయి ప్రదర్శనలు ఇచ్చి అందరిచేతా ప్రశంసలు అందుకున్నాను. ఇలా ఎంతో మందికి జీవితాన్ని ప్రసాదించిన సెయింట్ జోసెఫ్ హైస్కూల్ డైమండ్ జూబ్లీ వేడుకలు జరుపుకోవడం నిజంగా చాలా ఆనందంగా ఉంది.

ఎస్.ఏ ర్యాబ్, ప్రముఖ వ్యాపారవేత్త,
1976 బ్యాచ్ పూర్వ విద్యార్థి.

## పాఠశాల ఇచ్చిన ప్రోత్సాహంతోనే నేటికీ క్రీడల్లో రాణిస్తున్నా..



ప్రాథమిక విద్య సెయింట్ మేరీస్‌లో చదివాను. తర్వాత 5 నుంచి 10 వరకు సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో చేరాను. పాఠశాలలో విద్యతో పాటు ఆటలకు మంచి ప్రాధాన్యత ఉండేది. ఆ నాడు పాఠశాల ఇచ్చిన ప్రోత్సాహంతోనే నేటికీ వాలీబాల్, అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నాను. సెయింట్ జోసెఫ్ పాఠశాలలో చదువుకున్న రోజులు మరువలేనివి.

\- నాగేంద్ర త్రివేది, ప్రముఖ వ్యాపారవేత్త,
1977 బ్యాచ్ పూర్వ విద్యార్థి